Namasthe Telangana 01- 20/06/17

# మెట్రో కారిడార్లలో ప్రమాదాలపై అధ్యయన కమిటీ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : నగరంలోని మెట్రోకారిడార్ల ప్రాంతంలో ప్రమాదాలకు గల కారణాలను నివారణ చర్యలపై అధ్యయనం చేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక కమిటీని మెట్రోరైలు ఎండీ. ఎన్వీఎస్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం మెట్రో రైలు కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. హెచ్ఎమ్మార్ఎల్ అడిషనల్ డీసీపీ ఏ. బాలక్రిష్ణ మెంబర్ కన్వీనర్గా, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ నిపుణుడు డాక్టర్ టీఎస్. రెడ్డి, మెట్రో రైలు జీఎం టీఎన్. రాజేశ్వర్, జీహెచ్ఎంసీ ఈఈ (టీటీ) ఎం. వెంకటరెడ్డి, మెట్రోరైల్ ఈఈ వై.సాయపురెడ్డి, హైదరాబాద్ జాయింట్ కమిషనర్ నామినేట్ చేసిన అధికారి సభ్యులుగా కమిటీని నియమించారు. ఈ కమిటీ మెట్రో కారిడార్లలో పర్యటించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన తాత్కాలిక, శాశ్వత పరిష్కార మార్గాలను సూచించాల్సి ఉంటుంది. ఈ కమిటీ మెట్రో రైలుకు కని కైనా రోడ్డు సేఫ్టీపై పనిచేసి సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు ఇరుకుగా ఉన్న ప్రాంతాలు, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అధ్యయనం చేసే క్రమంలో సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులతో ఇంటరాక్ట్ కావాలని సూచించింది. తుది నివేదిక ఇచ్చే ముందు ఎల్అండ్టీ ఎం ఆర్ హెచ్ఎల్ను కూడా సంప్రదించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అతి వేగంతో వాహనం నడిపిన ఏపీ మంత్రి నారాయణ కుమారుడి ఘటనను పరిగణలోకి తీసుకుని ప్రమాదాలు నివారించాలన్న హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి మేరకు ఈ కమిటీని వేసినట్లు ఈ ప్రకటనలో తెలిపారు.